

పొగరుబో
ఈస్ట్‌మన్ కలర్

— తా రా గ ణ ం —

శోభన్‌బాబు • వాణిశ్రీ

సత్యనారాయణ • గుమ్మడి • రాజబాబు

అల్లురామలింగయ్య • రావుగోపాలరావు • హలం

ముక్కామల • పి. జె. శర్మ

సూర్యకాంతం • సుధ • విజయలక్ష్మి

హలం • రాజేశ్వరి మొ॥

పంపిణీదారులు :

ఆంధ్ర : తారకరామా

నైజాం : శ్రీ తారకరామా

అనంతపురం
కర్నూల్
కడప
బళ్లారి
} ద్వారకా ఫిలింస్

చిత్తూర్ నవభారత్

కథా సంగ్రహం

మంచికోసం శక్తివంచన లేకుండా పాటుపడే వ్యక్తి రాజు. అయితే నిరంకుశత్వాన్ని ద్వేషిస్తాడు. ఆత్మాభిమానమే అతని ఆస్తి.

అయితే విధివశాత్తూ చెయ్యని నేరం ఒకటి అతనిమీద మోపబడింది. అందుకుగాను జైలుశిక్షకూడా అనుభవించాడు. - నిర్దోషి.

భూషణంఅనే మేకవన్నెపులి సంఘవిద్రోహి మాయాజాలంలో యిరుక్కుని అతని నిజస్వరూపం తెలియక - అతనికోసం చిన్న చిన్న పనులు చేసినా - తన ఆత్మగౌరవాన్ని మాత్రం ఏనాడు కించపరచుకోలేదు.

శ్రీనివాసరావు నగరంలో పెద్ద పారిశ్రామికవేత్త. స్వర్గస్థుడైన అన్నగారి కూతురు అరుణను పంచప్రాణాలుగా పెంచుకుంటున్నాడు. రెండులక్షలైనా కట్నం యిచ్చి ఆమెకు జమీందారీ సంబంధం చేస్తానని శ్రీనివాసరావు అనటం సహించలేని - అతనిభార్య విరూపాక్షి తమ్ముడు కనకయ్యద్వారా భూషణం సహాయంకోరింది. అరుణని ఎలాగైనా వదిలించుకుంటే - తనకొడుకులు సూర్యచంద్రాలకు - శ్రీనివాసరావు కూతుళ్ళు సీత, గీతలను చేసుకుని ఆస్తికంతా అధికారి అవ్వాలని కనకయ్య దురాశ. భూషణంతో కలసి కుట్రచేసి రాజు ఒక పెద్దజాగీర్దార్ కొడుకుగా పరిచయంచేశాడు - శ్రీనివాసరావుకు. నల్లనివన్నీ నీళ్ళనినమ్మే శ్రీనివాసరావు అరుణకు ఆ సంబంధం ఖాయంచేశాడు.

అయితే మూడు ముళ్ళు వెయ్యడం అయిపోయిన తరువాత ఆ పెళ్ళికి వచ్చిన జైలర్ రాజు విషయంలో నిజాన్ని బయటపెట్టటంతో క్రుంగిపోయి ఆ పెళ్ళి రద్దుచేసుకోమని అరుణనికోరాడు.

అయితే అరుణమాత్రం తాళికట్టినవాడు హంతకుడైన బంది పోటైనా అతనే దైవం అని, అయిన వార్నందరినీ ఎదిరించి భర్తతో పాటు బయలుదేరింది.

ఆదర్శాలలో, అభిప్రాయాలలో ఉత్తర దక్షిణధృవాల తార తమ్యంగల ఆ యిద్దరూ భార్యాభర్తలై ఒకేకప్పు క్రింద నివసించడం ప్రారంభించారు. తన జీవితంలో జరిగిన ఒకానొక సంఘటనవలన సమాజంమీదే విరక్తిభావాన్ని ఏర్పాటు చేసుకున్న అతనిలో అంతర్వాహినిగావున్న మంచిని మేల్కొల్పటానికి అరుణ కృషి చెయ్యసాగింది.

అయితే అరుణ కృషిఫలించిందా? రాజులో ఆమె ఆశించిన మార్పువచ్చిందా? ప్రేమకీ - పగకీ మధ్యజరిగిన సంఘర్షణలో విజయం ఎవరిది? తెరమీదచూసి ఆనందించండి!

పాటలు

పాట నెం. 1

రచన :
శ్రీ శ్రీ

పాడినవారు
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : చింతకు చిగురే సింగారం
మనిషికి పొగరే బంగారం

చరణం : తడిగుడ్డలతో గొంతులుకోసే
చెడులోకంలో బ్రతకాలంటే
మనిషికి తెగింపు కావాలి
పొగరే చిగురులు వెయ్యాలి

చరణం : అన్యాయాలను నరకాలంటే
నేనే కత్తిని కావాలి
అక్రమాలనే తరమాలంటే
పొగరే నిప్పులు చెరగాలి !
ఏకాకిని పలుగాకులు పొడిచే
ఈ లోకంలో నడవాలంటే
గుండె ధైర్యమే కావాలి – నువు
పొగరుబోతువయి పోవాలి
ఆహః ... హాః ... హాః . హాః .... హాః .... హాః
ఏహే ... హే ... హే . . హే హే హే

పాట నెం. 2

రచన :
సి. నారాయణరెడ్డి

పాడినవారు :
పి. సుశీల – బృందం

పల్లవి : కొమ్మెక్కి నాడమ్మో తిమ్మిరాయుడు – చెట్టు
కొమ్మెక్కి నాడమ్మో తిమ్మిరాయుడు –
అయ్యయ్యో . . . . అయ్యయ్యో –

ఉరణం నిమ్మకు నీరెత్తినట్టున్నాడు - పాపం
నిచ్చెనేస్తేగాని దిగలేడు -
డూడూ బసవన్న డూడూ
దాదా దిగవన్న దాదా
ఎఱ్ఱగా బుఱ్ఱగా వున్నాడు - అబ్బో
ఎత్తుకో ఆరడుగుల చిన్నోడు -

చరణం : అచ్చోసిన ఆంబోతు లాంటోడు - అరిచి
చచ్చినా తిరగబడని చంటోడు
డీ అంటే డీ కొడతాడో - చేత
గాకుంటే కిందబడతాడో
డూడూ బసవన్న డూడూ
దాదా దిగవన్న దాదా -

చరణం : ఉలకనీ పలకనీ సరుకమ్మో - ఎంత
చిలికినా వెన్నరాని పెరుగమ్మో -
ఏ నాటు సారా పట్టేసిందో - మరి
ఏ పగటిచుక్కలు చుట్టేసిందో -
ఒళ్ళేమో ముడుచుకున్నాడు - కోతి
పిల్లలే జడుసుకున్నాడూ -
డూడూ తిమ్మన్నా - రావేమి రమ్మన్నా
డూడూ తిమ్మన్నా - రావేమి రమ్మన్నా

పాట నెం. 3

రచన — సి. నారాయణరెడ్డి

పాడినవాడు — ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : ముందొచ్చిన చెవులకంటే
వెనకొచ్చిన కొమ్ములువాడి
పొద్దు పొడుపు సూర్యుని కంటే

మధ్యాహ్నం ఎండలు వేడి
డీడీ డిడ్డీడీ ... డీడీ డిడ్డీడి ... ॥ముందొచ్చిన॥

చరణం :1 కొన్ని కొన్ని అందాలు ఉంటాయి - దాచు
కున్నా అవి దాగము పొమ్మంటాయి - మరి
కొన్ని కొన్ని పొంగులేవో ఉంటాయి - అణచు
కున్నా అవి ఆగములే అంటాయి - అదే
సృష్టిలోనె ఉందమ్మా తిరుగుబాటు - ప్రతి
చిలిపి వయసు కుంటుంది ఆటు పోటు -
డీడీ డిడ్డీడీ .. డీడీ డిడ్డీడి .. ॥ముందొచ్చిన॥

చరణం :2 సీమ సరుకులో లేని పిసురు - పల్లె
సీమ సరుకులో ఉంటుందసలు
కోరచూపు లేపుతుంది పొగలు - కన్నె
ఓరచూపు రేపుతుంది సెగలు - ఆ
సెగలలో చలిగాచుకుంటాను - పగలు
పగలంతా నిన్నే తలచుకుంటాను - రేయి
రేయంతా ఇవే కలలు కంటాను -
డీడీ డిడ్డీడి ... డీడీ డిడ్డీడి .... ॥ముందొచ్చిన॥

పాట నెం.

రచన : కొసరాజు   పాడినవారు : రమేష్, వసంత

పల్లవి : లేచాడు మొనగాడు
లేచి చూసి నీ దుమ్ము దులుపుతాడు
కన్నెపిల్ల కనబడితె
కన్ను సైగచేస్తాడు
కస్సు బుస్సు మంటేను
గాభరా తింటాడు - దూ దూ దూ ॥లేచాడు॥

చరణం :1 నైలాను గళ్ల చీర కట్టుకున్న చిన్నదీ
దీని సిగ్గు చితక - దీని సిగ్గు చితక
కులుకంతా నడకలోనే వున్నదీ

చరణం :2 చుక్కలాంటి సొగసేమి చేసుకుంటావు
ఓరబ్బీ ఒళ్లోన దాచుకుంటాను
దాచుకున్న సొగసేమి చేసుకుంటావు
చక్కనోడి కప్పగించి జారుకుంటాను
వయ్యారి వయ్యారి భామ
బంగారు బంగారు మామా

చరణం :3 కసిగావుంది - కసికసిగా వుంది
కిలకిల నవుతూ కలిసినప్పుడు, వెచ్చగుంటుందీ
వచ్చినదాన్నా వొదలద్దంటుందీ
నువ్ పక్కనుంటే వారెవ్వా హుషారుగున్నాను
నువ్ లేకపోతే ఒంటరిగా బేజారైనాను
అందుకనే అమ్మాయికి ఒక అబ్బాయుండాలీ
ఉంటేచాలదు బిత్తరపోక సరదాతీర్చాలి ॥కసిగా॥

పాట నెం. 5

రచన : కొసరాజు పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి. ఖుషీ ఖుషీ - బలే ఖుషీ
వారేవా - బలే ఖుషీ ఖుషీ
ముళ్ళతో వుంది రోజా
మూచ్చూస్తుంటేనే మజా ॥ఖుషీ॥

చరణం 1 ఉన్నోళ్ళకు బుర్రతక్కువ
ఉన్నదన్న పొగరు ఎక్కువ
నువ్వంటే నాకు మక్కువ
వాహ్వా - వాహ్వా - వాహ్వా ॥ఖుషీ॥

చరణం :2 బుద్ధిలేని పాడులోకం
పైనొకు దాసోహం
అది కాస్త క్షౌరమైతే
ఢుం - ఢుం - ఢుం ||ఖుషీ||

చరణం :3 నిషాలో వుంది జలసా
హుషారెక్కుతుంది హమేశా
చూడు చూడు దీని తమాషా
బుల్ బుల్ - బుల్ బుల్ - బుల్ బుల్ ||ఖుషీ||

పాట నెం. 6

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు : పి. సుశీల

పల్లవి : కట్టుకున్న అదే చీర
పెట్టుకున్నా అవే పూలు
ఇంతగ నిన్నే, వలచే నిన్నే
ఎందుకలా చూస్తావు
ఇంకా ఇంకా వుడికిస్తావు -

చరణం :1 చేద బావిలో చందురూడూ
చిలిపిగా మునకేస్తున్నాడు - యీ
మగువ మనసులో మరో చంద్రుడు
తగిన అల్లరి చేస్తున్నాడు -
చందురుని మునకలు నీటి వరకేనా ?
అందగాని అల్లరి అంతవరకేనా ?
అంతంత వరకేనా ? ||కట్టు||

చరణం 2 మైకం పెంచే మధువేమో
చీకటిలా కమ్మేస్తుంది
ఇల్లాలిచ్చే వలపేమో
ఎన్నో జన్మల వెలుగౌతుంది

వేసిన బంధం కాదంటావా ?
వేసిన అందం వలదంటావా ?
మరి ఏమంటావు ? ॥కట్టు॥

పాట నెం. 7

రచన : కొసరాజు　　పాడినవారు : రమేష్, రామారావు

పల్లవి : ఓ అత్తమ్మో అత్తమ్మో చెప్పమంటావా ?
గ్రంథం విప్పమంటావా ?
నువ్వుచేసింది బైట పెట్టమంటావా ?
రహస్యం - బ్రహ్మరహస్యం ॥ఓ అత్తమ్మో॥

చరణం :1 తప్పుడు పనులెవరైనా చెయ్యకూడదు
ప్లానులు వెయ్యకూడదు
గొంపలు తియ్యకూడదు
అసలు సంగతెప్పుడైనా దాచినా దాగదు
ఆపినా ఆగదు
ఔనా - ఔనా - ఔనా ॥అత్తమ్మో॥

చరణం :2 పిల్లి కళ్ళుమూసుకొని
ఎవరు చూడరనుకుంటుందీ
పాలు తాగుతుంటుందీ
వీపు బద్దలైనపుడు ఏమంటుందీ
ఖ్యారుమంటుందీ - గుండె
తారుమంటుందీ
మ్యావ్ - మ్యావ్ - మ్యావ్ ॥అత్తమ్మో॥

చరణం : నీ గుట్టుకప్పి పెట్టినందుకేమిస్తావు ?
మాకు ఎంతిస్తావు ?
చెప్పు - చెప్పు - చెప్పూ
ఇవ్వకుంటె ఏమవునో చూస్తావూ
బజారు కెక్కుతాము
నిజాన్ని కక్కిస్తాము ॥అత్తమ్మో॥

: సాంకేతిక నిపుణులు :

రచన	:	భమిడిపాటి రాధాకృష్ణ
పాటలు	:	డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు, శ్రీ శ్రీ.
సంగీతం	:	కె. వి. మహదేవన్
ఛాయాగ్రహణ దర్శకుడు	:	ఎస్. వెంకటరత్నం
కూర్పు	:	ఎ. సంజీవి
కళ	:	సూరన్న
నృత్య దర్శకులు	:	శ్రీనివాస్
స్టిల్స్	:	డి. రాధాకృష్ణమూర్తి - (మాతాన్) -
సాంగు రికార్డింగ్ : రీరికార్డింగ్	:	స్వామినాధన్-(విజయాగార్డెన్స్)-
నేపధ్యగానం	:	ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, రమేష్, రామారావు, పి. సుశీల,
మేకప్	:	కె. వి. సుబ్బారావు
దుస్తులు	:	వి. ఎస్. గాంధి
స్టూడియోస్	:	వాహిని, ప్రసాద్, ఎ. వి. యం.
ప్రాసెసింగ్	:	ఫిల్మ్ సెంటర్
అసోసియేట్ డైరెక్టర్	:	యు. ఎస్. పి. పాణి
ఆపరేటివ్ కెమెరామన్	:	ఓ. ప్రభాకర్
ప్రొడక్షన్ మేనేజర్	:	ఐ. కృష్ణమూర్తి
కొ-డైరెక్టర్	:	టి. యల్. వరప్రసాద్, బి. ఎ.,

స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకత్వం :

తాతినేని ప్రకాశరావు

శ్రీ రామకృష్ణా, విజయవాడ-3.

— తా రా గ ణం —

శోభన్‌బాబు • వాణిశ్రీ

సత్యనారాయణ • గుమ్మడి • రాజబాబు

అల్లురామలింగయ్య • రావూజీ • మాడా

వెంకట్రాలిసేని • పి. జె. శర్మ

సూర్యకాంతం • సుధ • విజయలక్ష్మి

హలం • రాజేశ్వరి మొ॥

పంపిణీదారులు :

ఆంధ్ర	:	తారకరామా
నైజాం	:	శ్రీ తారకరామా
అనంతపురం కర్నూల్ కడప బళ్లారి	}	ద్వారకా ఫిలింస్
చిత్తూరు	:	నవభారత్